# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శనివారం | 14.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

- పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్‌లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి





**న్యూఢిల్లీ,ప్రజాభూమి**

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ - కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని మిగతా 2లో..

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక



**న్యూఢిల్లీ,ప్రజాభూమి**

భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య మిగతా 2లో...

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, ప్రజాభూమి**



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం మిగతా 2లో...

## పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదు

- ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి
- వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

2లో






## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి షాక్

- మాజీ ఎమ్మెల్యేతో సహా
- నలుగురికి ఈడీ నోటీసులు నెల16న విచారణకు రావాలని వెల్లడి



**హైదరాబాద్, ప్రజాభూమి**

భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ మిగతా 2లో...

## అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

- 4 వారాల మధ్యంతర బెయిల్
- అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట – మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం – ఆలస్యమైన విడుదల – నేడు రిలీజ్

2లో



## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బాంబు బెదిరింపు

- ఆర్బీఐను పేల్చేస్తామంటూ బెదిరింపు మెయిల్
- అప్రమత్తమైన పోలీసులు.. విచారణ మొదలు

**న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి బాంబు బెదిరింపు వచ్చింది. బ్యాంకును పేల్చివేస్తామంటూ బెదిరింపు మెయిల్ రావడంతో తీవ్ర కలకలం రేగింది. ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌లో రష్యన్ భాషలో బెదిరింపులు వచ్చినట్లు ఒక మిగతా 2లో...



# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, ప్రజాభూమి

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట లభించినా జైలు నుంచి విడుదల కాలేక పోయారు. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు చేసింది. బన్నీ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. సాయంత్రం 4 గంటల నుంచి సుమారు గంటన్నర పాటు ఇరువురు లాయర్లు తమ వాదనలు వినిపించారు. అనంతరం ఉన్నత న్యాయస్థానం అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీచేసింది. పూర్తిస్థాయి బెయిల్‌కు నాంపల్లి కోర్టుకు వెళ్లాలని సూచించింది.

అల్లు అర్జున్ అరెస్ట్‌తో ఇవాళంతా నాటకీయ పరిణామాలు ఏర్పడ్డాయి. ఇవాళ మధ్యాహ్నం బన్నీని అరెస్ట్ చేసిన పోలీసులు నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. అక్కడ వాదనల అనంతరం న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. కాసేపటికే హైకోర్టులో బన్నీకి బెయిల్ లభించింది.

హైకోర్టులో అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను ఏ11గా పేర్కొన్న పోలీసులు మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టులో వాదించారు. ఇప్పటికే అరెస్టయినందున బెయిల్ కోసం మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. అయితే క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.

పుష్ప-2 సినిమా విడుదలకు ముందు సంధ్య థియేటర్‌లో బెనిఫిట్ షో చూసేందుకు అల్లు అర్జున్ వెళ్లిన సమయంలో తొక్కిసలాట జరిగిందని... అయితే అల్లు అర్జున్ థియేటర్ మొదటి అంతస్తులో కూర్చున్నారని, తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి కింద అంతస్తులో ఉన్నారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే ప్రేక్షకులు భారీగా తరలివచ్చినందున థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు



అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. సమాచారం ఇచ్చినప్పటికీ పోలీసులు తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు.

## నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి



మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్థన్ రెడ్డికి షాక్

మొదటిపేజీ తరువాయి

తసుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

మొదటిపేజీ తరువాయి

పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు‘ అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు‘ అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్య్ర పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్య్ర ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ’సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు‘ అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు విధించారు. న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం విధించారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేశారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హైదరాబాద్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామన్న పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## చట్టం తనపని తాను చేసుకు పోతుంది

- అల్లు అరెస్ట్ విషయం తన ప్రమేయం లేదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ప్రజాభూమి


టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

## బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం

- మైనార్టీ హిందువుల రక్షణ బాధ్యత యూనస్ ప్రభుత్వానిదే
- లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,ప్రజాభూమి

బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులవ్యవహారంపై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాల న్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈమేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు. అయితే బంగ్లాదేశలోని పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నారు. వీటిని నివారించ డానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవాలని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు తీవ్ర పరిస్థితులకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై



కూడా ఆందోళనలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన్లట్లైంది. కాగా షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. బంగ్లాలోని పరిస్థితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొంది. అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని ఇప్పటికే ఆ దేశ నాయకులకు స్పష్టం చేశామని వైట్ హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపరిచేందుకు తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

ఇమెయిల్ వచ్చింది. ఆర్బీఐకి బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు విచారణ చేపట్టారు. ఆర్బీఐని బాంబుతో పేల్చివేస్తామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మాతా రమాబాయి మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి.గతంలో కూడా ఆర్బీఐకి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది నవంబర్‌లోనే ఆర్బీఐ కస్టమర్ కేర్ విభాగానికి బెదిరింపు కాల్ వచ్చింది. ఉదయం 10 గంటలకు కాల్ వచ్చింది. తాను లష్కరే తోయిబా సీఈఓ అని బ్యాంకును పేల్చేస్తామంటూ బెదిరించాడు.ఈరోజు తెల్లవారుజామున, ఢిల్లీలోని 6 ప్రముఖ పాఠశాలలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే అనుమానాస్పదంగా ఏమీ లభించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఢిల్లీలోని ఈస్ట్ ఆఫ్ కైలాష్ DPS, సల్వాన్ స్కూల్, మోడ్రన్ స్కూల్ మరియు కేంబ్రిడ్జ్ స్కూల్‌లకు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. పోలీసులు నాలుగు పాఠశాలలకు చేరుకుని విచారణ ప్రారంభించారు.

## అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్

- భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్?
- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి




న్యూఢిల్లీ,ప్రజాభూమి

అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ‘ఇస్రో’ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు. అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం. అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని ‘నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)’ విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమం లో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### ఇద్దరు మావోయిస్టులు మృతి

బీజాపూర్, ప్రజాభూమి

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబీంగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని

# ప్రజా వైద్యానికి ప్రాధాన్యత

- తిమ్మాపూర్ మండలవాసులకు చేరువలో 108 అంబులెన్స్ సేవలు
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు . తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చిందన్నారు.





అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎన్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అనిల్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

టీయూజేడబ్ల్యూ జిల్లా ఈసీ తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టీయూజెడబ్ల్యూ) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. శుక్రవారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో శ్రీ తాపాల లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ మెంబర్ గా ఘన విజయం సాధించడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలానికి చెందిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు,మండల విలేకరులతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సీసీ రోడ్లు లేక ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

సీసీ రోడ్లు డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు వేములవాడ పట్టణంలోని 12వ వార్డు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. మరియు వేములవాడ రూరల్ కుడా వెంటనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి మున్సిపల్ అధికారులు ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అపరిశుభ్రమైన పరిసర ప్రాంతాలతో అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఆర్ ఎంను కలిసిన జెఏసి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు నిర్మించబడిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించి ఆవిష్కరించుటకు సహకరించాలని ఆర్టీసీ ఆర్ఎం ను శుక్రవారం రోజున కార్యాలయంలో కలిసిన జేఏసీ నాయకులు . ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల క్రితం మహనీయుల విగ్రహాలను నెలకొల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయం పై ఆర్ఎం బి రాజు స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి అవిష్కరణకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుంద్ర రాజయ్య, మాతంగి లక్ష్మన్ అంబాల సతీష్ కన్నం లక్ష్మన్ కోమ్ము సంపత్ సముద్రాల మల్లేశం వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## 010 పద్దుల ద్వారా చెల్లింపులు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనకై భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమం గత దశాబ్ద కాలంగా ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు పి ఎం టి ఏ - టీఎస్ పిలుపుమేరకు శుక్రవారం రోజున తిమ్మాపూర్ మోడల్ స్కూల్లో భోజన విరామ సమయంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు, నోషనల్ సర్వీస్ సాధన, పీజీటీ లకు జెల్ అప్ గ్రేడేషన్, హెల్త్ కార్డు మంజూరు చేయాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అనాథ పిల్లలకు వివేకానంద పాఠశాల ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

గోదావరిఖని కి చెందిన ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ అనే బాలల సంరక్షణ సంస్థ ప్రతినిధులు గంగాధరలోని వివేకానంద విద్యాలయంని సందర్శించి అనాథ పిల్లల కోసం ఆర్థిక సహాయం కోరగా , పాఠశాల విద్యార్థులు మరియు అధ్యాపకుల సహకారంతో 12,589 రూ.





పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ అనంతరెడ్డి వారికి అందించారు.అనాథ మరియు అంగవైకల్య పిల్లల అభ్యున్నతికి మా పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా పని చేస్తోందని మానకొండూరమ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసిందని, వారి ఆకాంక్షలను పట్టించుకోకపోవడం వల్లనే ఆ పార్టీని పక్కన బెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టారన్నారు. బీఆర్ఎస్ ఏలుబడిలో వ్యవస్థలన్నీ విచ్ఛిన్నమయ్యాయని, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థను కోలుకోని విధంగా దెబ్బతీ





శారని ఆయన విమర్శించారు. ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన దుయ్య బట్టారు. గత ప్రభుత్వంలో 3 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని కాగ్ నివేదికను చూపిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు కార్పొరేట్ సంస్థల నుంచి తీసు కున్న అప్పులను గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. తమది రైతు ప్రభుత్వమని డాంభికాలు పలికిన బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూటిగా ప్రశ్నించారు. విశ్వసనీయతను కోల్పోయిన బీఆర్ఎస్ నేతల మాటలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, ఉప తహసీల్దార్ మల్లేశం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్స, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అంతగిరి వినయ్, మొలంగూరు సదానందం గౌడ్, బండారి తిరుపతి, కూరెల్లి ప్రశాంత్, ఇసాముద్దీన్, అనిల్,ఆడెపు అజయ్,గట్టు తిరుపతి గౌడ్, ఆరీఫ్, ప్రవీణ్, గుర్రం బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ లాక్కున్నందుకు కత్తితో పొడిచిన స్టూడెంట్

లక్నో, ప్రజాభూమి

కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవ యుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు. కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. మరోవైపు తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు. ఆయన కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి దాడికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా ఇద్దరు విద్యార్థుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## లింగాపూర్ పాఠశాల విద్యార్థులకు గ్రీన్ కో సమస్త క్రీడా దుస్తులు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

మానకొండూరు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల లింగాపూర్ లో శుక్రవారం రోజున గ్రీన్ కో పెన్నార్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ మానకొండూరు సమస్త వారు సి ఎస్ ఆర్ నిధుల నుండి పాఠశాలలోని 73 మంది బాలబాలికలకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ ఎం మధుసూదనాచారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని చక్కగా చదువుకోవాలని క్రీడల్లో రాణించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ జీయ్యంగార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- చర్చి ఫాదర్ ప్రశాంత్ రెడ్డి.

(ప్రజాభూమి,బెజ్జంకి)

మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం అని బెజ్జంకి క్రాసింగ్ చర్చి ఫాదర్ ప్రశాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాస్ట్ డిసిటి,గీతా ఆశ్రమ పాఠశాల కరస్పాండెంట్ నారెడ్డి సుదర్శన్ రెడ్డి సౌజన్యంతో 15 వేల రూపాయల విలువ గల నూతన దుస్తులను 15 మంది పిల్లలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫాదర్ ప్రశాంత్ రెడ్డి




మాట్లాడుతూ సమాజంలో చాలామంది డబ్బు ఉన్న వారు ఉంటారని కాకపోతే సేవ గుణం ఉండి,సమాజానికి సేవ చేసేవారే ప్రపంచానికి పరిచయం అవుతారన్నారు.ఇలాంటి సేవలందిస్తూ కృపా భవన్ విద్యార్థులకు చేదోడు వాదోడుగా తమ సహాయాన్ని అందిస్తూ దాతృత్వాన్ని ప్రకటిస్తున్న బెజ్జంకి క్లబ్ లోని సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ డిసిఎస్,పుల్లూరి ప్రభాకర్,క్లబ్ ప్రెసిడెంట్ నారోజు శంకర చారి,వైస్ ప్రెసిడెంట్ వెల్ది సత్యనారాయణ,పాస్ట్ ప్రెసిడెంట్స్ ఎలుక రవీంద్ర ప్రసాద్,రాజ్ పురోహిత్ భరత్ సింగ్,కృపా భవన్ సిస్టర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### - ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు సర్వే చేపడుతున్నట్లు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలనలో ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం 1680 మంది దరఖాస్తు చేసుకున్నారు. అట్టి ఇండ్ల మంజూరు కోసం అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, నాయకులు సైతం దరఖాస్తులు చేసుకున్న వారి వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించారు. అనంతరం అధికారులు ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారమే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి తప్పకుండా ఇళ్ళ నిర్మాణాలు చేపడుతామని వెల్లడించారు. తమ ఇంటికి వస్తున్న అధికారులకు దరఖాస్తు చేసుకున్నవారు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, తాళ్ల విజయ్ కుమార్, రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, మిడిదొడ్డి భాను, దీటి నర్సింలు, నల్ల బుచ్చయ్య, ఏద్దెంది మహేందర్, దాప మహేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ తదితరు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మొత్తం 441 దరఖాస్తులు

### - అర్జీలు స్వీకరించిన ప్రత్యేకాధికారి దివ్య

హైదరాబాద్,ప్రజాభూమి

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 110, మైనార్టీ సంక్షేమ శాఖ సంబంధించి 76, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, హోం శాఖ కు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## బేగంబజార్‌లో దారుణ ఘటన

### - భార్యా కుమారుడి హత్య..ఆపై ఆత్మహత్య

హైదరాబాద్,ప్రజాభూమి

బేగంబజార్ పోలీస్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ భర్త తన భార్య గొంతు కోసి, కుమారుని గొంతు నులిమి హత్య చేశాడు. ఆపై అతను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణాన్ని మరో కుమారుడు చూశాడు. తల్లిని, తమ్ముణ్ణి చంపుతున్న సమయంలో భయాందోళనకు గురైన పెద్ద కుమారుడు తప్పించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న బేగంబజార్ పోలీసులు క్లూస్ టీంతో సంఘటన ప్రదేశానికి చేరుకుని.. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యలకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మహమ్మద్ సిరాజ్ అలీ, భార్య హేలియ, కుమారుడు హైజాన్.. కుటుంబంలో భార్య, భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సిరాజ్ భార్య, కొడుకుని హత్య చేసిన తర్వాత సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకున్నాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సిరాజ్ కుటుంబం.. బ్రతుకు దేరువు కోసం నగరానికి వచ్చారు. ఈ ఘటనకు కారణం తెలియరాలేదు. కాగా సూసైడ్ నోటులో ఏం రాశాడో తెలియదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. అతను యూపి నుంచి వచ్చి ఇక్కడ సెటిల్ అయ్యాడని తెలుస్తోంది. అలాగే హైదరాబాద్ మియాపూర్‌లో విషాదం చోటు చేసుకుంది. నాగలక్ష్మి అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంది. ఆన్ లైన్‌లో గుర్తు తెలియని మందు ఆర్డర్ చేసుకుని.. సేవించి ఆత్మహత్య చేసుకుంది. కాగా ఇటీవలే నాగలక్ష్మికి వివాహమైంది. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

### - పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ,ప్రజాభూమి



ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు. వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

# నిరుపేదల వైద్యానికి సర్కార్ ఆసరా

### - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులలో ఖరీదైన వైద్యం పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వం అందించే సహాయం ఆసరానిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని వారు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడం గుదిబండగా మారిన తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ ద్వారా అందజేస్తున్న సహాయం మేలు చేకూరుస్తున్నదని ఆయన చెప్పారు. మండలంలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 14.10 లక్షల రూపాయల సహాయం అందజేయడమే కాకుండా 63 మందికి కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద 63.07 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, తహశీల్దార్ రాజేశ్వరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి



రవీంద్రాచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, మహేందర్, సహదేవ్, గసికంటి సంపత్, బాబురావు, గొల్లెన కొమురయ్య , మాషం రామకృష్ణ , తాళ్ల నరేశ్, కనకం అశోక్, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, మడుపు ప్రేమ్ కుమార్, నల్ల శ్రీనివాస్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ - ఎమ్మెల్యే కవ్వంపల్లి

### - సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే
### - సీసీ రోడ్, కిచెన్ షెడ్ పనులకు శంఖుస్థాపన

(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండలంలో మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ బెజ్జంకి మండల కేంద్రంలో,దాచారం గ్రామంలో కిచెన్ షెడ్,ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ కి భూమి పూజ చేశారు.అనంతరం మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు.గ్రామీణ స్థాయిలో క్రీడాకార్లుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే





సీఎం కప్ నిర్వహించటం జరుగుతుందన్నారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్-2024 మండల స్థాయి పోటీలు విజయవంతంగా ముగిశాయి.మండల స్థాయిలో వివిధ రకాల క్రీడాపోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ,ఎంపీడీఓ కడవేరుగు ప్రవీణ్,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై క్రిష్ణ రెడ్డి,ఎంఇఓ మాలతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్లు చెప్యాల శ్రీనివాస్,రావుల నర్సయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ అక్కరవేణి పోచయ్య,నాయకులు బైర సంతోష్,రొడ్డ మల్లేశం,జెల్ల ప్రభాకర్,డైరెక్టర్లు బండిపెల్లి రాజు, పులి సంతోష్,మచ్చ కుమార్,పుల్ల పోచయ్య,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శానాగొండ శరత్ యూత్ మండల అధ్యక్షులు కర్రావుల సందీప్,నాయకులు కుంట హరిక్రిష్ణ,బోనగం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



### - నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్
### - ముస్తాబాద్ ఎస్ఐ చిందం గణేష్

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని,ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని తెలిపారు.నేరాల సంఖ్య తగ్గించుటకు, శాంతిభద్రతలను కాపాడుట లో,తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు తిరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వడానికి, ఇతర విషయాల్లో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.మండలం గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాల యందు సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.చాలామంది ప్రజలు వాహనాలు నంబర్ ప్లేటు లేకుండా వాహనాలు నడుపుతున్నారని వాటిపై స్పెషల్ డ్రైవ్ చేస్తూ 120 మందిపై చలానా వేయడం జరిగిందని తెలిపారు.శుక్రవారం నుండి మైనర్ వాళ్లు వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.మైనర్ వాళ్లకి వెహికల్ తల్లి దండ్రులు గాని,వెహికల్ ఓనర్ గాని ఇచ్చిన మైనర్లు పట్టుబడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు తల్లిదండ్రులు వారి పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వద్దని ప్రమాద బారి నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు.

## మోప్మా సిబ్బంది అక్రమ అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

గత ఐదు నెలలుగా సరైన జీతాలు రాక అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర పట్టణ పేదరిక నిర్మూలన సమస్త మోప్మా చెందిన ఉద్యోగులు ఈ సందర్భంగా వారు శుక్రవారం రోజున హైదరాబాదులోని రాష్ట్ర మోప్మా కార్యాలయానికి తమ బాధలను చెప్పుకునేందుకు కరీంనగర్ జిల్లా మొప్మా ఉద్యోగులు వెళుతున్న తరుణంలో తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట టోల్ ప్లాజా వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు తాము శాంతియుతంగా హైదరాబాద్ వెళ్లి తమ సమస్యలను విన్నవించుకునే సమయంలో పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరమని మోప్మా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు



# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

- రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది
- రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు : మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,ప్రజాభూమి

రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## తెలంగాణ తల్లి రూపాన్ని ఏలా మార్చుతారు

- తెలంగాణ తల్లిపై సీఎం గెజిట్ ఇవ్వడం దారుణం : కవిత



హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమంలో స్ఫూర్తి నింపిన రూపాన్ని విగ్రహంగా మలుచుకున్నామని చెప్పారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారణమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకున్నామని, జీవో ఇస్తేనే వారి విగ్రహాలు పెడతామా అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి జీవో ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యమని, ప్రజలు కాదన్నారు. ఆ పార్టీది తెలంగాణ వాదం కాదని, కాంగ్రెస్ వాదమని విమర్శించారు. మీరు ముమ్మాటికీ కాంగ్రెస్ వాదులే తప్ప తెలంగాణ వాదులు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకుని ప్రశ్నిస్తున్నారని, ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారన్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. జీవో కూడా విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా తెలంగాణ తల్లిని నిలుపుకుంటామన్నారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బతుకమ్మని అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మని తొలగించి చెయ్యిగుర్తు పెట్టారని ఆరోపించారు.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

- రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



న్యూఢిల్లీ, ప్రజాభూమి

భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.

## పుష్ప అరెస్ట్‌తో చిత్ర పరిశ్రమ షాక్

హైదరాబాద్,ప్రజాభూమి

అల్లు అర్జున్ అరెస్టుతో ఒక్కసారిగా సినిమా పరిశ్రమల్రో కుదుపు వచ్చింది. ఆయన అరెస్టు అయిన సంగతి తెలుసుకున్న వారంతా స్పందిస్తున్నారు. మరోవైపు మెగా స్టార్ చిరంజీవి తన షూటింగ్స్ రద్దు చేసుకున్నారు. విశ్వంభర షూటింగ్‌లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి సెట్ నుంచి నేరుగా అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. మొదట హాస్పిటల్‌కు, లేక నాంపల్లి కోర్టుకు వస్తారని ప్రచారం జరిగింది. అల్లు అర్జున్ ను వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. అదే సమయంలో ఇటు చిరంజీవి తన షూటింగ్ రద్దు చేసుకుని అల్లు అర్జున్ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెగా బ్రదర్ నాగబాబు కూడా అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. చిరంజీవి, నాగబాబు ఇద్దరూ అల్లు అర్జున్ కుటుంబసభ్యులతో సమావేశం అయ్యారు.

## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి చలి

- తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం



హైదరాబాద్, ప్రజాభూమి

తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోద య్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది .ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

## ప్రియాంకగాంధీ ప్రసంగంపై రాహుల్ గాంధీ ప్రశంస

- ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని కితాబు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

లోక్ సభలో తన సోదరి ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక ప్రసంగం బాగుందని కితాబునిచ్చారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి గెలిచారు. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై రాహుల్ గాంధీ పైవిధంగా స్పందించారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్ సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. విపక్షాల తరఫున ప్రియాంక గాంధీ చర్చను ప్రారంభించారు. ప్రసంగం సందర్భంగా ఆమె బీజేపీ, ఆరెస్సెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించిందన్నారు. కానీ లోక్ సభ ఫలితాల్లో పూర్తి మెజార్టీ రాకపోవడంతో బీజేపీ వెనక్కి తగ్గిందన్నారు.

## జగదీప్ ధన్‌కడ్, మల్లిఖార్జున్‌ఖర్గేల మధ్య మాటల యుద్ధం



న్యూఢిల్లీ,ప్రజాభూమి

రాజ్యసభలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. చైర్మన్ జగదీప్ ధన్‌కడ్.. ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధన్‌కడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మెన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు.

## మోడీ సభలో లేకుండా రాజ్యంగపై చర్చలా

- సమాజ్‌వాదీ ఎంపి అఖిలేశ్ విమర్శలు



న్యూఢిల్లీ,ప్రజాభూమి

సభలో ప్రధాని మోదీ లేకుండా రాజ్యాంగంపై చర్చలా?’అని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ య్యబట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే హయాంలో వేలాది మంది సామాన్యులు దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. చాలా మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం నియంత పాలన సాగిస్తోందని, ఉత్తర్‌ప్రదేశ్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయకుండా అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. ’మహిళలు పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా పోలీసులు గన్‌లతో బెదిరించి అడ్డుకున్నారు. అయినప్పటికీ ప్రాణాలకు తెగించి వారంతా పోలింగ్‌లో పాల్గొన్నారని సభకు వివరించారు. దేశ సరిహద్దుల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, పొరుగున ఉన్న చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతున్నా తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని విమర్శించారు. మరోవైపు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి తలసరి ఆదాయంపై ప్రభుత్వం కచ్చితమైన గణాంకాలతో ప్రకటన విడుదల చేయాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు. దేశంలో పౌరులంతా సమానమేనని, కానీ, ఇప్పుడు మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడతామన్నారు. దీనివల్ల కులాల మధ్య వ్యత్యాసం తగ్గుతుందని వివరించారు.

# అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం

- బట్టలు కూడా వేసుకోనీయకపోవడం దారుణం
- మండిపడ్డ హోంశాఖ సహాయమంత్రి బండి



న్యూఢిల్లీ, ప్రజాభూమి

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని.. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయని బండి సంజయ్ తెలిపారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు సరైన ఏర్పాట్లు చేయకపోవడం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నేరస్తుడిగా చూడొద్దని.. ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని హితవు పలికారు. తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను ఇవాళ మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సుమారు రెండు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. బన్నీ నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీని తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లారు. కాగా, అల్లు అర్జున్ అంశంలో చట్ట ప్రకారం ఫాలో అవుతున్నామని పోలీసులు తెలిపారు

## ప్రజా సమస్యలపై పోరాడే ఫార్ములే కేటీఆర్ : బాల్కసుమన్



హైదరాబాద్,ప్రజాభూమి

ప్రజా సమ్యస్యల మీద పోరాడే పోరాట ఫార్ములే కేటీఆర్ అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆశా కార్యకర్తలైన, ఆడబిడ్డల మీద, గురుకుల పసిబిడ్డల ఫుడ్ పాయిజనింగ్ మీద స్పందించి సర్కార్ మెడలు వంచే ఫార్ములే కేటీఆర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి మీద జరుగుతున్న దాడులను ప్రశ్నించే ఫార్ములే కేటీఆర్, ఏడాదికాలంగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న మూర?పు సీఎం ఆగడాలను,అన్యాయాలను నిలదీస్తున్న నాయకుడే మన కేటీఆర్ అని చెప్పారు. ప్రభుత్వానికి మింగుడుపడని, కొరకరాని కొయ్యగా మారి, ప్రజలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కేటీఆర్‌పై సర్కారు కుట్రలు, కుతంత్రాలకు కొదవలేదని విమర్శించారు. ప్రశ్నించడమే నేరమా, నిలదీయడమే పాపమా? అని ప్రశ్నించారు. లగచర్ల, దిలావర్‌పూర్‌పై, రైతుకు బేడీల మీద, విద్యార్థుల మరణాలపై, గురుకుల సంక్షోభాలపై నిలదీస్తున్నందుకే కేటీఆర్ కుట్రలా అంటూ నిలదీశారు. కిషన్ రెడ్డిని కిస్మత్ రెడ్డి అంటు విమర్శించిన సీఎం రేవంత్.. స్వయంగా వెళ్లి ఆయనకు సన్మానం చేస్తాడని, కిషన్‌రెడ్డి చేయించుకుంటాడని విమర్శించారు. ప్రజలను అరిగోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీలో కుస్తీ పడతాయని, తెలంగాణలో మాత్రం దోస్తీ చేస్తాయన్నారు. మీ కుట్రలకు, కుతంత్రాలకు తమ నాయకుడు అదరడు, బెదరడని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాడని, మీ అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలపై నిలదీస్తూనే ఉంటాడని స్పష్టం చేశారు.

## స్వామివారిని దర్శనానికి 24 గంటల సమయం



తిరుమల, ప్రజాభూమి

కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 21 కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 61,178 మంది భక్తులు దర్శించుకోగా 22,464 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.85 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ఇవి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు...

న్యూఢిల్లీ, ప్రజాభూమి

జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు. 'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అనుమానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు. అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యానించారు. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.

## వైసీపి నాయకుడు అవినాష్‌రెడ్డి అరెస్టు



అమరావతి,ప్రజాభూమి

కడప పార్లమెంట్ సభ్యుడు, వైసీపీ నాయకుడు అవినాష్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సాగు నీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాలలో వైసీపీకి చెందిన రైతులకు నో డ్యూస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులతో పాటు అవినాష్ రెడ్డి వేముల తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ అప్పటికే టీడీపీకి చెందిన రైతులు ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముందుజాగ్రత్తగా పోలీసులు అవినాష్ రెడ్డిఅదుపులోకి తీసుకొని వేముల పోలీస్‌స్టేషన్‌కు అక్కడి నుంచి పులివెందులకు తరలించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భావించి రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయడానికి వస్తే పరాభవం ఎదురవుతుందనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు ఆడడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు రాజకీయాలు చేయడం క్షమించరాని తప్పని పేర్కొన్నారు . ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేకపోతే సాగునీటి సంఘాలకు నామినేటెడ్ పదవుల మాదిరి చేసుకుంటే సరిపోయేదని. ఈ మాత్రం దానికి ఎన్నికలని పేరు పెట్టడం దేనికని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లడించారు.

# ఏపీ దశ దిశను మార్చేలా స్వర్ణాంధ్ర - 2047 విజన్

- తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే లక్ష్యం
- ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోన్న భారత్
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు






అమరావతి, ప్రజాభూమి

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ.. విజన్ డాక్యుమెంట్ తీసుకురావడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. చారిత్రక సమావేశానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకుందని వ్యాఖ్యానించారు. 'పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది' అని చంద్రబాబు వివరించారు.'నేను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను. కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశా. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉంది. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసింది. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉంది. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశాం. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటార్న. ఆ రోజు అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశా. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉంది' అని చంద్రబాబు చెప్పారు.'మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారు. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయి. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమే. వెల్త్, హెల్త్, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్‌టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.



## రైతు సమస్యలపై నిలదీస్తే అరెస్టులా?

- మండిపడ్డ మాజీమంత్రి వెల్లంపల్లి

విజయవాడ,ప్రజాభూమి



రైతుల సమస్యలపై నిలదీస్తే ..అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా వెళ్లేందుకు సిద్ధమైన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు అవుతూ శైలజ రెడ్డి బెల్లం దుర్గ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావును, అసిఫ్ ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ఏదైతే ఉందో రైతులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాటను తప్పిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తల పెట్టిన శాంతియుత కార్యక్రమాన్ని అక్రమంగా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కలెక్టర్‌కు వినతి ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రజలకు ఒక క్రికెట్ సిక్స్ ఇచ్చిన కుటమి ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజులు సరైన రీతిలో బుద్ధి చెప్తారు అని వెల్లంపల్లి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తున్న ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ని నడిరోడ్డుపై పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వినతిపత్రాన్ని ఇవ్వడానికి బయలు దేరిన అవినాష్‌ను మరికొందరు వైసిపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పోలీసుల తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు తగవని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవడం తప్పా అంటూ పోలీసులను నిలదీశారు. తమను ఎక్కడకు తీసుకెళుతున్నారో పోలీసులు సమాధానం చెప్పాలని అడిగారు.

## మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత



సంగారెడ్డి, ప్రజాభూమి

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ లారీ డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవు నుంచి వాటిని ముంబైకి తరలిస్తున్నారని తెలుస్తున్నది. పట్టుబడిన డ్రగ్స్‌ను చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, లారీ డ్రైవర్, క్లీనర్ పరారైన్లు అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డీఆర్ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నారు, దీనివెనక ఎవరున్నారనే విషయమై ఆరాతీస్తున్నారు.

## ఐఐటీ స్కాలర్‌పై ఏసీపీ అఘాయిత్యం

లక్నో,ప్రజాభూమి

ఆమె ఐఐటీ రిసెర్చ్ స్కాలర్. సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా ఏసీపీతో పరిచయం ఏర్పడింది. అదనుగా తీసుకున్న పోలీస్ అధికారి పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను లోబర్చుకున్నారు. అనంతరం మాటమార్చడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అతడిని విధుల నుంచి తప్పించిన సీపీ.. విచారణ కోసం అడిషనల్ డీసీపీ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. బాధితురాలు ఐఐటీ కాన్పూర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నది.
సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా కాన్పూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మహమ్మద్ మోహిసిన్ ఖాన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలం తర్వాత ఇద్దరిమధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఆమెను ప్రేమలోకి దించిన ఏసీపీ.. తన భార్యకు విడాకులు ఇచ్చి ఆమెను పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. మాయమాటలు చెప్పి ఆమెపై అఘాయిత్యానికి ఒటిగట్టాడు. అనంతరం ఇచ్చిన మాటను తప్పడంతో మోసపోయానని గ్రహించిన ఆమె నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతోడీసీపీ అంకితా శర్మ, ఏడీసీపీ అర్చన సింగ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వారు కాన్పూర్ ఐఐటీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు చెప్పిన దాంట్లో నిజం ఉందని తేలడంతో సీపీ అఖిల్ కుమార్‌కు నివేదిక అందించారు. దీంతో ఏసీపీపై అత్యాచారం సహా తీవ్రమైన సెక్షన్ల కింద ఏసీపీపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అతడిని విధుల నుంచి తప్పించి డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

## జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

న్యూఢిల్లీ,ప్రజాభూమి



దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీపరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయా ల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీ పడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్ ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌ఖు లైఫ్‌లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి.

ప్రజాభూమి

# అంజింక్యా రహానే విధ్వంసకర బ్యాటింగ్

## - తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం



ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై ఫైనల్ చేరింది. బరోడాతో శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టీమిండియా వెటరన్ బ్యాటర్ అంజింక్యా రహానే(56 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. శశ్వాత్ రావత్(29 బంతుల్లో 4 ఫోర్లతో 33), కృనాల్ పాండ్యా(24 బంతుల్లో 4 ఫోర్లతో 30), శివాలిక్ శర్మ(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థీ, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తనుష్ కోటియన్, అథర్వ అంకోలేకర్ తలో వికెట్ తీయగా.. సుయాన్ష్ షెడ్గే రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై 17.2 ఓవర్లలో 4 వికెట్లకు 164 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ పృథ్వీ షా(8) విఫలమవ్వగా.. అజింక్యా రహానే, శ్రేయస్ అయ్యర్(30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) రాణించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ ముంగిట అయ్యర్ ఔటవ్వగా.. అజింక్యా రహానే శతకాన్ని చేజార్చుకున్నాడు. సుర్యాన్ష్ షెడ్గే విన్నింగ్ సిక్స్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. బరోడా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యుసింగ్ రాజ్‌పుత్, శశ్వాత్ రావత్ తలో వికెట్ తీసారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రహానేకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ టోర్నీ రహానే అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. వరుసగా 52, 68, 22, 95, 84, 98 పరుగులు చేశాడు. ఈ టోర్నీ ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన రహానే.. 172 స్ట్రైక్‌రేట్‌తో 366 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట రహానే సూపర్ ఫామ్ కనబర్చడంతో అతన్ని కొనుగోలు చేసిన కేకేఆర్ సంతోషంలో మునిగి తేలుతోంది. రూ. 1.50 కోట్ల కనీస ధరకే రహానేను కేకేఆర్ దక్కించుకుంది. వచ్చే సీజన్‌లో అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. రహానే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'కొన్నిసార్లు 90 పరుగులు కూడా సెంచరీల్లాంటి అనుభూతినిస్తాయి. తినడం, పడుకోవడం.. భారీ స్కోర్లు చేయడం రహానే రొటీన్'అని కొనియాడింది.

# సుందర్ గబ్బా టెస్ట్ ఆడేనా?



బ్రిస్బేన్ టెస్టు కోసం ఆస్ట్రేలియా తన ప్లేయింగ్ ఎలెవన్‌ని ఖరారు చేసింది. అయితే, టీమ్ ఇండి యా ఏలాంటి ప్లేయింగ్ 11తో మైదానంలోకి రానుందో ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో ఓ ఫొటోతో ఈ అంచనాలకు తెర దింపినట్లైంది. తాజాగా బయటకు వచ్చిన ఓ ఫొటోతో ప్లేయింగ్ 11పై ఓ క్లారిటీ వచ్చేసింది. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో కారణంగా గబ్బా టెస్టు కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, భారత స్పిన్ ఆల్ రౌండర్ సుందర్ ఎలాంటి ఫొటోను ప్రపంచానికి అందించాడు? అతను తన %శ% హ్యాండిల్‌తో పాటు మరో 3 ఫొటోలను పోస్ట్ చేశాడు. అందులో 14 డిసెంబర్ 2024, బ్రిస్బేన్. సుందర్ ఈ పోస్ట్‌కి క్యాప్షన్‌ని ఒకే పదంలో రాశాడు. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో గబ్బా టెస్ట్ కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనిని చేర్చడానికి సూచనగా మారింది. భారత జట్టులో అశ్విన్ స్థానంలో సుందర్‌కు అవకాశం కల్పించ వచ్చు. ఇక్కడ ఆడిన చివరి టెస్టులో భారత్ విజయంలో అతని పాత్ర నిర్ణయాత్మకమై నందున భారత జట్టు మేనేజ్‌మెంట్ దీన్ని చేయాలని ఆలోచిస్తుండవచ్చు. 2 ఇన్నింగ్స్‌లలో 84 పరుగులు చేయడం ద్వారా, పంత్, గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. జట్టులోని మిగతా ఆటగాళ్ల విషయానికొస్తే, గబ్బా పిచ్ స్వభావాన్ని బట్టి చూస్తే, అందులో ఎలాంటి మార్పులకు అవకాశం లేదు. అంటే, బ్యాటింగ్, ఫాస్ట్ బౌలింగ్‌లో ఏదైనా మార్పు వచ్చే అవకాశాలు తక్కువ. అడిలైడ్‌లో ఆడిన ఆటగాళ్లే అక్కడ కూడా ఆడుతున్నారు. టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11:రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా.


# ఆఖరి వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం

## - వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం



సెయింట్ కిట్స్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 2014 తర్వాత బంగ్లాదేశ్‌పై వన్డే సిరీస్ గెలిచిన విండీస్.. మూడో వన్డేలో రికార్డు ఛేజింగ్ చేసింది. సెయింట్స్ కిట్స్ వేదికలో ఇదే అత్యుత్తమ ఛేదన. అంతేగాక వన్డే ఫార్మాట్‌లో వెస్టిండీస్ ఇదే అత్యుత్తమ మూడో ఛేదన. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో అయిదు వికెట్లకు 321 పరుగులు చేసింది. మహ్మదుల్లా (84 నాటౌట్‌బీ 63 బంతుల్లో, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ (77బీ 73 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), సౌమ్య సర్కార్ (73బీ 73 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), జేకర్ అలీ (62 నాటౌట్‌బీ 57 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తాచాటారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ రెండు వికెట్లు, మొటియ్, రూథర్‌ఫర్డ్ తలో వికెట్ తీశారు. అయితే బంగ్లాదేశ్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ సౌమ్య సర్కార్-మెహదీ హసన్ మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఇక ఆఖర్లో ఆరో వికెట్‌కు మహ్మదుల్లా-జేకర్ అలీ అభేద్యంగా 150 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 45.5 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అరంగేట్ర ప్లేయర్లు అమీర్ జాంగూ (104 నాటౌట్‌బీ 83 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), కీసీ కార్టీ (95బీ 88 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) విధ్వంసం సృష్టించారు. మొటియ్ (44 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే వెస్టిండీస్ ఛేదన అంత సాఫీగా సాగలేదు. 31 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ కీసీ కార్టీ అద్భుత ప్రదర్శనతో ఇన్నింగ్స్ నిర్మించాడు. అతను ఔటైన అనంతరం అమీర్ బాదే బాధ్యతను అందుకుని జట్టుకు విజయాన్ని అందించాడు. బంగ్లా బౌలర్లలో రిషద్ హొస్సేన్ రెండు, తస్కిన్ అహ్మద్, నాసుమ్, హసన్ తలో వికెట్ తీశారు.

# కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం



నేటి నుంచి బ్రిస్బేన్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరగనుంది. ఈ మైదానం ఆస్ట్రేలియా యొక్క బలమైన కోటగా పరిగణించబడుతుంది. గతసారి ఇదే మైదానంలో భారత జట్టు విజయం సాధించింది. బ్రిస్బేన్‌లో జరగనున్న మ్యాచ్‌కు ముందు కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం చేశాడు. భారత్ %-% ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ప్రారంభం కావడానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉంది. బ్రిస్బేన్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ టీమిండియాతో మైండ్ గేమ్‌లు ఆడడం ప్రారంభించాడు. అతను తన జట్టులో ఫాంలోలేని స్టీవ్ స్మిత్ పేరును తీసుకొని భారత జట్టును భయపెట్టడానికి ప్రయత్నించాడు. నిరంతరాయంగా ఫ్లాప్ అవుతున్న స్మిత్ గురించి, కమిన్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని, త్వరలో భారీ ఇన్నింగ్స్ చూడవచ్చంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో స్మిత్ గురించి రహస్యం కూడా వెలుగులోకి వచ్చింది. స్టీవ్ స్మిత్ గత కొంతకాలంగా ఫామ్‌లో లేడు. పరుగుల కోసం వెతుకుతున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను 3 ఇన్నింగ్స్‌లలో 6 సగటుతో 19 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత 10 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 17.91 సగటుతో 179 పరుగులు చేశాడు. అడిలైడ్ టెస్టులో, అతను 2 పరుగులు చేసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రాకు బలి అయ్యాడు. అయినప్పటికీ, నెట్ ప్రాక్టీస్ సమయంలో స్మిత్ చాలా షార్ప్‌గా కనిపిస్తున్నాడని కమిన్స్ చెప్పాడు. అతనికి చాలా సమయం ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, చాలాసార్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రత్యర్థి జట్లపై ఇలాంటి మెంటల్ ట్రిక్స్ ప్రయోగిస్తూనే ఉంటారు. అయితే, ఇది నిజం కూడా కావచ్చు. ఎందుకంటే ఈలోగా స్మిత్ తన బ్యాటింగ్ విషయంలో దిగ్గజ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ మైఖేల్ హస్సీ నుంచి సలహా కోరినట్లు కూడా వెల్లడైంది. స్టీవ్ స్మిత్ తన ఫామ్ గురించి ఆందోళన చెందుతున్నాడు. దీనికి సంబంధించి, అతను అడిలైడ్ టెస్టుకు ముందు మైఖేల్ హస్సీని కలిశాడు. ఈ కాలంలో తక్కువ ప్రాక్టీస్ చేయాలని స్మిత్‌కు హస్సీ సూచించాడు. మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్ నెట్స్‌లో చాలా ప్రాక్టీస్ చేస్తారని హస్సీ చెప్పాడు. అయితే, వయసు పెరిగే కొద్దీ ఆటగాళ్లు తక్కువ ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. 35 ఏళ్ల స్మిత్ ప్రస్తుతం శిక్షణ కంటే మానసికంగా, శారీరకంగా తాజాగా ఉండాల్సిన అవసరం ఉందని మైఖేల్ హస్సీ అభిప్రాయపడ్డాడు. హస్సీ ప్రకారం, అతను స్మిత్‌కు అదే సలహా ఇచ్చాడు. రెండో టెస్టులో అతని సలహాను అనుసరించి, స్మిత్ కొన్ని సెషన్లను వదిలేశాడు. కానీ ప్రయోజనం కనిపించలేదు. అయితే కమిన్స్ మాటలు నిజంగా నిజమైతే మాత్రం టీమిండియాకు ఆందోళన కలిగించే విషయమే. స్మిత్ ఫామ్‌లో ఉంటే ఔట్ కాకుండా భారీ స్కోర్లు చేసే బ్యాట్స్‌మెన్ అని తెలిసిందే.

# బంతిని చూసి బాదడమే ఇప్పటి జనరేషన్

## - టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్



ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది తమ జనరేషన్ బ్యాటర్లకు అనవసరమని, బంతిని చూసి బాదడమే తమకు తెలుసని టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. తొలి రెండు టెస్ట్‌ల్లో ఇరు జట్లు చెరో విజయం సాధించడంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. దాంతో గబ్బా టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ ప్రిపరేషన్స్‌ను టీమిండియా పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. తమ ప్రిపరేషన్స్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని తాము తాజాగా ప్రారంభిస్తామని, మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతామని చెప్పాడు. 'ఒక్కసారి కూడా గెలవకపోతే బాధపడాలి. కానీ గత పర్యటనలో మేం ఇక్కడ విజయం సాధించాం. భారత గడ్డపై అదే జోరు కొనసాగించాం. ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది ఈ జనరేషన్‌కు అనవసరం. బంతిని చూసి ఆడటమే తెలుసు. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ అంతా బాగుంది. జట్టంతా కలిసి డిన్నర్ చేశాం. ఎంతో సరదాగా గడిపాం. అడిలైడ్‌లో మేం ఆశించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ పరాజయంతో ఆందోళన పడటం లేదు. ఇక నుంచి మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతాం. గబ్బా టెస్ట్‌లో గెలిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీలోనూ పైచేయి సాధిస్తాం. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైంది. కానీ ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నాం. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతాం. గబ్బాలో మాకు మెరుగైన రికార్డ్ ఉంది. ఇక్కడికి రాగానే మైదానం మొత్తం తిరిగాం. ఇక్కడ మంచి జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ పిచ్ కూడా బాగుంటుంది.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. వరల్డ్ చెస్ ఛాంపియన్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు టీమిండియా తరపున శుభ్‌మన్ గిల్ అభినందనలు తెలిపాడు. అతి చిన్న వయసులోనే వరల్డ్ చెస్ ఛాంపియన్ గెలవడం దేశానికే గర్వకారణమని కొనియాడాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. ఆ జోరును మాత్రం కొనసాగించలేకపోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది.

# అనసూయ..
# చీరలో హంసలాంటి అందం..



తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది.అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ "హంస అందం" అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది. అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అన సూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు అనసూయ ఫ్యాషన్ సెన్స్‌ను కొనియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ట్రెండ్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం ఆమె ప్రత్యేకత. ఆమె తన ఫోటోషూట్‌ల ద్వారా యువతకు ఫ్యాషన్ స్ఫూర్తిగా నిలుస్తూ, మరింత ప్రశంసలు అందుకుంటోంది. ఇక ప్రస్తుతం కూడా అనసూయ పలు బిన్నమైన సినిమాలతో బిజీగా మారింది. అలాగే తమిళ్ హిందీ భాషల్లో కూడా ఆమె అవకాశాలు వస్తున్నట్లు టాక్.

# దుస్తులు మార్చుకోవటానికీ టైం ఇవ్వరా..? : అల్లు అర్జున్



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో చిక్కడపల్లి పోలీసులు సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని తెలిసిందే. అయితే అరెస్ట్ చేసే సమయంలో బన్నీ నివాసం దగ్గర హైడ్రామా కొనసాగింది. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశాడు. పోలీసులు తనను తీసుకెళ్లడంలో అభ్యంతరం లేదన్న అల్లు అర్జున్ ఉన్న పళంగా తమతో రావాలంటే ఎలా..? దుస్తులు మార్చుకునేందుకు అవకాశం కూడా ఇవ్వరా..? అంటూ ప్రశ్నించాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్ బెడ్‌రూం వరకు వెళ్లి డ్రస్ మార్పించి టీ షర్ట్, షార్ట్‌లో పీఎస్‌కు తీసుకెళ్లారు.అల్లు అర్జున్‌తోపాటు తండ్రి అల్లు అరవింద్ కూడా వాహనం ఎక్కాడు. అయితే తండ్రిని వాహనం ఎక్కొద్దంటూ వారించి కిందికి దించేశాడు. ఏం జరిగినా.. మంచైనా చెడైనా అంతా నాదేనంటూ చెప్పాడు. పోలీసుల రాక నేపథ్యంలో బన్నీ సతీమణి స్నేహారెడ్డి కన్నీళ్లు పెట్టుకుంది. దీంతో ఆమెను దగ్గరకు తీసుకొని ధైర్యం చెప్పాడు అల్లు అర్జున్.

### సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం

# విక్టరీ వెంకటేశ్



క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపా దించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తు న్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్ కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరో లియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# బిగ్ బాస్ 8 : విన్నర్ ఎవరు..? రన్నర్ ఎవరు..?




బిగ్ బాస్ సీజన్ 8 మరో మూడు రోజుల్లో ముగుస్తుంది. ఈ సీజన్ మొదటి నుంచి అన్ లిమిటెడ్ ట్విస్ట్ అండ్ టర్న్ అని చెబుతూ అనుకున్నట్టుగానే ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తూ వచ్చారు. ఈ సీజన్ వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ ముందు వరకు ఆట ఒకలా ఉంటే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ తర్వాత మరోలా మారింది. ముఖ్యంగా అవినాష్, రోహిణిల వల్ల హౌస్ లో ఎంటర్టైమెంట్ అదిరిపోయింది. వారిద్దరు లేకపోతే ఈ సీజన్ చాలా బోరింగ్ గా సాగేది. ఇక నిఖిల్, పృధ్వి, ప్రేరణ, నబీల్ లతో పాటు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ లో గౌతం, అవినాష్ బెస్ట్ ఆట ఆడారు. అందుకే ఫైనల్ ఫైవ్ లో నిఖిల్, గౌతం, అవినాష్, ప్రేరణ, నబీల్ నిలిచారు. వీరిలో టైటిల్ ఫైట్ లో నిఖిల్ వర్సెస్ గౌతం ఫైట్ నడుస్తుంది. ఐతే ఈ సీజన్ లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన గౌతం కు బయట ఎక్కువ ఫాలోయింగ్ ఏర్పడింది. వైల్డ్ కార్డ్ గా వచ్చిన అతను రెండో వారమే వెళ్లాల్సి ఉన్నా లక్కీగా సేఫ్ అయ్యాడు. అప్పటి నుంచి గౌతం ఎత్తుకి పైఎత్తు అనిపించేలా టాస్కుల్లో గెలిచినా గెలవకపోయినా తన ఆవేశంతో అవతల వారిని టార్గెట్ చేస్తూ ఆడియన్స్ దృష్టిలో పడ్డాడు. బిగ్ బాస్ సీజన్ 8 టైటిల్ ఫైట్ గౌతం, నిఖిల్ ల మధ్య జరుగుతుంది. ఈ ఇద్దరికి ఆడియన్స్ నుంచి సూపర్ సపోర్ట్ లభిస్తుంది. ఇద్దరికీ విన్నర్ అయ్యే క్వాలిటీస్ ఉన్నాయి. ఐతే నిఖిల్ మొదటి నుంచి హౌస్ లో ఉంటూ టాస్కుల్లో తన బెస్ట్ ఇస్తూ వచ్చాడు. అతను మధ్యలో అమ్మాయిల విషయంలో కాస్త రాంగ్‌గా పోట్రే చేయబడ్డాడు. నిఖిల్ ఫ్యాన్స్ అంతా కూడా అతనికే సపోర్ట్ చేస్తూ గెలిపించాలని చూస్తున్నారు. మరోపక్క గౌతం ఫాలోవర్స్ కూడా అతన్ని గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు బిగ్ బాస్ లో తెలుగు కంటెస్టెంట్ గెలవాలని గౌతం ని ప్రోత్సహిస్తున్నారు. బిగ్ బాస్ హౌస్‌లో భాష ప్రాతిపదికన చూస్తూ తెలుగు వాడు కాబట్టి గౌతం ని గెలిపించాలని సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు. టైటిల్ రేసులో వీరిద్దరి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఎవరు గెలిచినా చాలా తక్కువ రేషియోతో గెలిచే అవకాశం ఉందని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 8 ఫైనల్ ఎపిసోడ్‌లో ఎవరిని విన్నర్ గా అనౌన్స్ చేస్తారు.. ఎవరిని రన్నర్ చేస్తారన్నది ఆసక్తికరంగా ఉంది. ఏది ఏమైనా బిగ్ బాస్ సీజన్ 8లో విన్నర్ గురించి ఎవరికి వారే తమ ఎక్స్ పెక్టేషన్స్ చెబుతున్నారు. సోషల్ మీడియాలో విన్నర్ ఎవరన్న దాని మీద ఒక రేంజ్ లో డిస్కషన్స్ నడుస్తున్నాయి.

# బ్లాక్ డ్రెస్‌లో అందాల సికిందర్ క్లీవేజ్‌షో!



యే మేరి లైఫ్ హై టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్‌గా కెరీర్ ఆరంభంలో కొన్ని సినిమాలు చేసినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావంను చూపించలేదు. పైగా నటిగా సినిమాలతో కంటే ఈమెకు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఎక్కువ శాతం ఈమె సినిమాలు చేయకుండా సీరియల్స్ చేస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో ఈమెకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా షామా సికిందర్ గురించిన చర్చ జరుగుతూ ఉంటుంది. వయసు పెరిగినా ఈమె అందం తగ్గకుండా మరింత పెరిగిందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. 1998లో ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించి నిర్మించిన ప్రేమ్ అగ్గన్‌తో 16 ఏళ్ల వయసులోనే షామా సికిందర్ హిందీ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సినిమాల్లో ఆఫర్ల కోసం చాలానే ప్రయత్నాలు చేసిన షామా సికిందర్ బుల్లి తెర ద్వారా వచ్చిన ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుంది. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా ఎక్కువ గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు, వీడియోలు ఎప్పుడూ వైరల్ అవుతున్నాయి. ఈమెకు బాలీవుడ్ నుంచి చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా వాటిపై ఆసక్తి చూపించకుండా కెరీర్‌లో ముందుకు సాగడం కోసం టీవీ సిరీస్‌లను ఎంపిక చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ముద్దుగుమ్మ షామా సికిందర్ ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలను షేర్ చేసింది. తన అందమైన ఫోటోలను షామా సికిందర్ రెగ్యులర్‌గా షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉంటాయి. అయితే ఈ సారి మాత్రం అంతకు మించి అందంగా ఈ బ్లాక్ డ్రెస్‌లో ఉందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా క్లీవేజ్ షోతో ఈ అమ్మడు చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. మరోసారి ఈమె వైరల్ అవుతోంది. అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో ఉండే షామా సికిందర్‌కి ఇప్పటికీ సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు వస్తున్నాయి. అయితే ఆమె మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేయకూడదని భావిస్తుంది. పెద్ద హీరోల సినిమాల్లో, క్రేజీ సినిమాల్లో నటించాలని ఈ అమ్మడు కోరుకుంటుంది. అందుకే ఈమధ్య కాలంలో ఈమె సినిమాలకు ఓకే చెప్పలేదు. ఇంత అందంను వెండి తెరపై చూడాలని చాలా మంది అనుకుంటూ ఉన్నారు. మరి ముందు ముందు అయినా షామా సికిందర్ కోరుకునే స్థాయి సినిమా ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి.

### రాబిన్ హుడ్.. మైత్రీ సంక్రాంతి

# స్కెచ్ మామూలుగా లేదు!



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ సరైన హిట్ కోసం చాలా కాలంగా వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆయన తన అప్ కమింగ్ మూవీ రాబిన్ హుడ్ పై గట్టి నమ్మకం పెట్టుకున్నారు. ఎలా అయినా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నారు. ఇప్పటికే నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వచ్చిన భీష్మ సూపర్ సక్సెస్ అందుకోవడంతో.. రాబిన్ హుడ్ కూడా అలరిస్తుందని అంతా అంచనా వేస్తున్నారు. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాపై ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. క్రిస్మస్ కానుకగా సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. రిలీజ్ కు టైమ్ దగ్గరపడుతున్న వేళ.. ఒక్కసారిగా ప్రమోషన్స్ ఆగిపోయాయి. సినిమా రిలీజ్ వాయిదా పడుతుందని కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఓవైపు సినిమా వర్క్ పెండింగ్ ఉంది!.. మరోవైపు పుష్ప-2 దూసుకుపోతోంది.. దీంతో క్రిస్మస్ కు రిలీజ్ చేస్తే వసూళ్లపై ప్రభావం పడుతుందనే కారణంతో పోస్ట్ పోన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నితిన్ మాత్రం.. క్రిస్మస్ కే సందడి చేయాలని పట్టుబట్టినా.. వాయిదా వేయడం తప్పలేదని సమాచారం. అయితే పోస్ట్ పోన్ సరే.. మరి రాబిన్ హుడ్ రిలీజ్ ఎప్పుడనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సంక్రాంతి కానుకగా రాబిన్ హుడ్ ను రిలీజ్ చేయనున్నారని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. జనవరి 13వ తేదీన విడుదల చేయనున్నారని తెలుస్తోంది. అయితే సంక్రాంతికి ఇప్పటికే మూడు సినిమాలు ఫిక్స్ అయ్యాయి. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, బాలయ్య డాకు మహారాజ్, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు.. ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇప్పుడు రాబిన్ హుడ్ కూడా రానున్నట్లు తెలుస్తోంది. అయితే రాబిన్ హుడ్ కాకుండా మిగతా మూడు చిత్రాల్లో రెండు స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్నవే. మరొకటి నాగవంశీ రూపొందిస్తున్నారు. ఇప్పుడు తానేం తక్కువ అన్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ కూడా రాబిన్ హుడ్ తో సంక్రాంతికి వచ్చేస్తుందన్నమాట. అయితే నిజానికి మైత్రీ సంస్థ.. అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో పొంగల్ కు సందడి చేద్దామనుకుని ఇప్పటికే ఫిక్స్ అయింది. కానీ ఆ సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ అయింది. ఇప్పుడు రాబిన్ హుడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోందట. థియేటర్ల విషయంలో కాస్త పోటీ ఉన్నా.. ఇప్పటికే అజిత్ మూవీ కోసం మైత్రీ సంస్థ లాక్ చేసి ఉంచిందని టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు అవి రాబిన్ హుడ్ కు దక్కుతాయని సమాచారం. పుష్ప-2 కూడా తమదే కాబట్టి.. ఆ మూవీ ఎగ్జిబిటర్స్ కూడా సపోర్ట్ చేస్తారు. కాబట్టి రాబిన్ హుడ్ మూవీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్రాంతికి రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఎప్పుడూ దిల్ రాజు వర్సెస్ మైత్రీ అనేలా పోటీ ఉంటుండగా.. ఇప్పుడు సంక్రాంతికి కూడా అదే పరిస్థితి కనిపించనుంది. అదే సమయంలో రాబిన్ హుడ్ కంటెంట్ పై కూడా మేకర్స్ నమ్మకంతో ఉన్నారు. మరి ఆ మూవీ పొంగల్ కు వచ్చి ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.